www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 14 నవంబర్ 2024
5
చిత్తూరు

ఉత్తమ ఉపాధ్యాయుడికి అభినందనలు

ఉపాధ్యాయుడిని అభినందిస్తున్న యూటీఎఫ్ నాయకులు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా కాణిపాకం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన సురేంద్ర బాబు ఎన్నిక కావడం అభినందనీయమని ప్రధానోపాధ్యాయులు సురేష్‌బాబు తెలిపారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత సురేంద్రబాబు మాట్లాడుతూ తనకు సహకరించిన సహచర ఉపాధ్యాయులు, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న సురేష్‌బాబును ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు సోమశేఖర్‌నాయుడు, ఉపాధ్యాయులు శాంతాదేవి, జయలక్ష్మి ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

యార్డుల్లో.. డంప్ ఏదీ..?

తేనేపల్లి డంపింగ్ యార్డ్‌ను పరిశీలిస్తున్న ఈవోపీఆర్డీ

తక్కువ ధరతో రైతులకు సేంద్రియ ఎరువులు అందించాలన్న ప్రభుత్వ లక్ష్యాలు క్షేత్రస్థాయిలో నీరుగారుతోంది. లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన డంపింగ్ యార్డులు గ్రామీణ ప్రాంతాల్లో నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. సంపద సృష్టి కేంద్రాలు పనిచేయకపోవడంతో సేకరించిన చెత్తను ఎక్కడ వేయాలో తెలియక పారిశుధ్య కార్మికులు నానా తంటాలు పడాల్సి వస్తోంది. కొన్నిచోట్ల పారిశుధ్య కార్మికులు లేకపోవడం తో గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్యం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. దీంతో ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తోంది.

- ప్రజాశక్తి-పూతలపట్టు

- నిరుపయోగంగా సంపద సృష్టి కేంద్రాలు
- గ్రామాల్లో ఎక్కడి చెత్త అక్కడే
- నామ మాత్రపు చర్యలతో మమ అనిపిస్తున్న అధికారులు

గ్రామ పంచాయితీలను అభివృద్ధి పథంలో నడపాలన్న ఉద్దేశంతో సంపద సృష్టి కేంద్రాలను నిర్మించారు. ప్రస్తుతం అవి అలంకారప్రాయంగా దర్శనమిస్తున్నాయి. మాట వరసకు కూడా సంపాదన సృష్టించే ప్రయత్నం చేయడం లేదన్న విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. దీంతో లక్షలు వెచ్చించి నిర్మించిన కేంద్రాలు పాడవుతున్నాయి. వ్యర్థాలను డంపింగ్ యార్డులకు తరలించడానికి ట్రాక్టర్లు హరిత రాయబారులను ప్రభుత్వం కేటాయించింది. కొన్ని చోట్ల మాత్రమే ఇది కొనసాగుతోంది. వర్మీ కంపోస్ట్ తయారీకి అధికార యంత్రాంగం చర్యలు చేపట్టిన పాపాన పోలేదు. దీంతో కేంద్రాల వద్ద చెత్త పేరుకుపోతోంది. లక్షలు వెచ్చించి నిర్మించిన కేంద్రాలు కొన్నిచోట్ల ఆకతాయిలకు అడ్డాగా మారాయి. మరి కొన్నిచోట్ల పశువుల పాకగా ఉన్నాయి.

రెండు చోట్ల మాత్రమే..

పూతలపట్టు మండల కేంద్రంలో మొత్తం 25 పంచాయతీలు ఉండగా 16సంపద సృష్టి కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇందులో ప్రస్తుతం రెండు మాత్రమే పనిచేస్తున్నాయి. మిగిలిన 14 నామమాత్రంగా దర్శనమిస్తున్నాయి. సంపద సృష్టి దేవుడెరుగు కానీ సేకరించిన చెత్తను ఎక్కడ వేయాలో తెలియక పారిశుధ్య కార్మికులు నానా అవస్థలు పడుతున్నారు. పి కొత్తకోట, పంటపల్లి గ్రామాల్లోని సంపద కేంద్రాలు మాత్రమే రైతులకు ఉపయోగకరంగా ఉన్నాయి.

చెత్త సేకరణ కష్టమే..

గత ప్రభుత్వంలో చెత్త సేకరణకు హరిత రాయబారులను వినియోగించుకున్నారు. పెద్ద పంచాయతీ కేంద్రాల్లో చెత్త అధికంగా సేకరణ కావడంతో ట్రాక్టర్లను ఏర్పాటు చేశారు. హరిత రాయబారులు ప్రతి ఇంటి వద్దకు వెళ్లి పొడి చెత్త, తడి చెత్తను వేరు చేసి డంపింగ్ యార్డులకు తరలించేవారు. ప్రస్తుతం వీరు కనుమరుగు కావడంతో కొన్నిచోట్ల చెత్త సేకరణ పూర్తిగా స్తంభించిపోయింది. మండలంలో మొత్తం 55మంది హరిత రాయబారుల అవసరం కాగా ప్రస్తుతం 32మంది మాత్రమే ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. వీరిలో కూడా కొందరు సక్రమంగా రావడం లేదన్నట్లు సమాచారం.

పరిశీలిస్తున్నాం.. వినియోగంలోకి తెస్తాం

మండలంలో నిరుపయోగంగా ఉన్న అన్ని డంపింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్నాం. పనిచేయని 14డంపింగ్ యార్డులను వెంటనే వినియోగంలోనికి తేవడానికి కసరత్తు ప్రారంభించాం. రైతులకు సేంద్రియ ఎరువులు సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకుంటాం. పారిశుధ్య కార్మికులు తక్కువగా ఉన్న కారణంగా సమస్యలు తలెత్తుతున్నాయి. వీటిని వెంటనే అధికమిస్తాం.

- శ్రీనివాసులు, ఈవోపీఆర్డి, పూతలపట్టు

అక్రమ క్వారీ ఆపాలి

రహదారిపై ధర్నా చేస్తున్న గ్రామస్తులు

క్వారీ

- 'బ్లాస్టింగ్ వల్ల పిల్లలు భయపడుతున్నారు..
- 'రాత్రి పూట నిద్రలేకుండాపోతోంది
- 'హైవేపై కీళపట్టు గ్రామస్తుల ధర్నా

వినతి పత్రం అందజేస్తున్న గ్రామస్తులు

ప్రజాశక్తి-విజయపురం(నగరి): నగరి పట్టణం పరిధి కీళపట్టు సమీపంలో నిర్వహిస్తున్న క్వారీని వెంటనే ఆపాలని కీళపట్టు గ్రామస్థులు ధర్నా చేశారు. బుధవారం తిరుపతి– చెన్నై హైవేపై అక్రమ క్వారీని ఆపాలంటూ ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్వారీ పేరుతో ఇష్టం వచ్చినట్లు పెద్ద పెద్ద శబ్దాలను సృష్టించే బాంబులు పేలుస్తున్నారని, ఇది సరైన పద్ధతి కాదని, పలుమార్లు హెచ్చరించిన లెక్క చేయడం లేదన్నారు. అంతే కాకుండా రాత్రి పూట బ్లస్టింగ్ శబ్ధానికి పిల్లలు నిద్రలో ఉలిక్కపడి లేచి ఏడుస్తున్నారని స్థానిక మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. అంతే కాకుండ గర్భవతులు సైతం భయందోళనకు గురై, నిద్రపోవడం లేదన్నారు. క్వారి నుంచి వచ్చే శబ్దం వల్ల రాత్రి పూట నిద్ర పట్టడం లేదని, వెంటనే క్వారీని ఆపాలని స్థానిక అధికారులు పలుమార్లు చెప్పినట్లు వారు పేర్కొన్నారు. అయినా అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. క్వారీ యజమాన్యం ఇచ్చే మామూళ్ల మత్తులో నిద్రబోతున్నారని, గ్రామస్తులు బాధలు తెలియడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన జిల్లా అధికారులు క్వారీని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఒక వేళ జిల్లా అధికారులు స్పందించకపోతే ఆందోళన మరింత ఉధృతం చేస్తామన్నారు. అనంతరం ఆర్‌డీవో కార్యాలయంలోని ఏవో శివరామన్‌కు అర్జీ అందజేశారు.

హక్కుల ఉల్లంఘన.. వైసీపీ వల్లే

- చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: వైసీపీ అనుసరిస్తున్న చట్ట వ్యతిరేక విధానాల వల్లే ఏపీలో మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతోందని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు అన్నారు. బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రాజ్యాంగాన్ని అనుసరించి, ప్రజాస్వామ్య బద్ధంగా.., చట్టాలకు లోబడే ఎన్‌డీఏ సర్కార్ పనిచేస్తోందని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అటువంటి ప్రభుత్వంపై బురదజల్లడం, వైసీపీకి తగదని హితవు పలికారు. ఏపీలో మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతోందని ఆరోపిస్తూ.. వైసీపీ ఎంపీల బృందం ఢిల్లీలో జాతీయ మానవ హక్కుల సంఘాన్ని ఆశ్రయించిన నేపథ్యంలో.. చిత్తూరు ఎంపి స్పందించారు. కొందరు వైసీపీ నాయకులు, కార్యకర్తలు అనుసరిస్తున్న చట్ట వ్యతిరేక కార్యకలాపాలు ఎందరో అభాగ్యుల పాలిట శాపంగా మారుతున్నాయని తెలిపారు. ఎక్కడా.. ఎవరిని.. చట్టానికి విరుద్ధంగా నిర్బంధించలేదని ఎంపీ స్పష్టం చేశారు. ఏపీ డీజీపీ మానవహక్కుల ఉల్లంఘనలని పట్టించుకోవడం లేదని వైసిపి ఎంపీలు వ్యాఖ్యానించడం హాస్యాస్పదమన్నారు. వైసీపీ కోరుకున్నట్లు.. జాతీయ మానవ హక్కుల సంఘం జోక్యం చేసుకుని విచారణ జరిపితే నిజాలు వెలుగులోకి వస్తాయన్నారు.

పరీక్షా ఫలితాలు విడుదల

ప్రజాశక్తి-కుప్పం టౌన్: ద్రావిడ విశ్వవిద్యాలయంలో బుధవారం ఫ్రీ పీహెచ్డీ ఫలితాలను విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు ఆచార్య దొరస్వామి విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విశ్వవిద్యాలయ పరిధిలోని వివిధ కోర్సులకు సంబంధించిన విద్యార్థులు తమ పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు తెలిపారు. పరీక్షలకు హాజరైన విద్యార్థులలో 99శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. వారి పరీక్ష ఫలితాలు ఆయా విభాగాలలో విశ్వవిద్యాలయ వెబ్సైట్ నందు అందుబాటులో ఉంటుందని తెలిపారు. అనంతరం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

14 నుంచి క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: 18 ఏళ్ళ నిండిన ప్రతి ఒక్కరూ క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. ఈ నెల 14 నుంచి ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని ఆయన పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో క్యాన్సర్ పరీక్షలకు సంబంధించిన గోడ పత్రికలను, బ్యానర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి ఇంటిలో 18 ఏళ్ళ నిండిన వారందరికీ క్యాన్సర్ పరీక్షలు ఉచితంగా చేయడం జరుగుతుందని క్యాన్సర్‌పై విజయం స్క్రీనింగ్‌తోనే సాధ్యమన్నారు,. ముందస్తు పరీక్షలు చేయించుకోవడం ద్వారా క్యాన్సర్‌ను సులభంగా తరిమి కొట్టవచ్చునన్నారు. ఈ అంశాన్ని నిర్లక్ష్యం చేయకుండా, ఎటువంటి సందేహాలు లేకుండా ఆలస్యం చేయకుండా పరీక్షలు చేసుకోవాలన్నారు. 14 నుంచి అసంక్రమణ వ్యాధుల నిర్ధారణ పరీక్షల నిర్వహణ ప్రారంభమవుతుందన్నారు. సిహెచ్‌ఓ, ఏఎన్‌ఎం, ఆశ కార్యకర్తలు రోజుకి ఐదు ఇండ్లు మాత్రమే స్క్రీనింగ్‌ను చేయడం జరుగుతుందని వివరించారు. గోడ పత్రికల ఆవిష్కరణ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ హిమవంశీ, డిఎంహెచ్‌వో డాక్టర్ ప్రభావతీ దేవి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిణి హైమావతి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

బాంబ్ బ్లాస్ట్ కేసులో చింటూకు ఊరట

చింటూ(ఫైల్‌ఫోటో)

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: 2007 డిసెంబర్ 31వతేది చిత్తూరు కట్టమంచి వద్ద మాజీ శాసనసభ్యులు సికె బాబు కారుపై జరిగిన బాంబ్ బ్లాస్ట్ జరిగిన విషయం తెలిసిందే. అందులో ముద్దాయిగా రామ చంద్రశేఖర్ అలియాస్ చింటూను పరిగణిస్తూ హత్య కేసులో ఎస్‌సి నెంబర్ 330/2010, చిత్తూరు జిల్లా 9వ అదనపు జిల్లా, సెక్షన్స్ కోర్టు యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది. తనకు జిల్లా కోర్టు విధించిన శిక్షపై హైకోర్టులో డివిజన్ బెంచ్‌లో సిఆర్‌ఎల్‌ఎ నెంబర్ 1094/2018 అప్పీలు చేస్తూ చింటూ న్యాయవాది తన వాదనలను హైకోర్టుకు వినిపించారు. వాదనలు విన్న హైకోర్టు చింటూపై ఉన్న జీవిత ఖైదు శిక్షను మంగళవారం కొట్టివేసింది. ప్రస్తుతం మేయర్ డబుల్ మర్డర్, ఎంఎస్‌ఆర్ సర్కుల్ వద్ద చోటు చేసుకున్న సికె బాబుపై గన్‌ఫైరింగ్ కేసులో చిత్తూరు సబ్‌జైలో చంద్రశేఖర్ (చింటూ) ఉన్నారు.

రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలి

- అధికారులకు కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశం

ప్రజాశక్తి-పూతలపట్టు: రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సుమిత్ కుమార్ ఎన్‌హెచ్‌ఎస్ అధికారులను ఆదేశించారు. మండలంలోని పేట అగ్రహారం గ్రామం వద్ద చెరువు మొరవ ఎత్తినప్పుడు జాతీయ రహదారి వద్ద నీరు తన్నుకుపోయి పంట పొలాలు మునిగిపోతున్నాయి. నీరు అధికంగా చేరినప్పుడు గ్రామంలోని ఇండ్లలోకి వస్తున్నడంతో ఇబ్బందులకు గురైన గ్రామస్తులు సమస్యను ఎమ్మెల్యే మురళీమోహన్ ద్వారా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో బుధవారం కలెక్టర్ పేట అగ్రహారం గ్రామాన్ని పరిశీలించారు. జాతీయ రహదారి పక్కన ఉన్న డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచి గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎన్‌హెచ్‌ఎస్ రెండో విడత భూసేకరణలో భాగంగా ఈ గ్రామానికి చెందిన రైతులు భూమిని ఇవ్వమని.. తమ సమస్యలను పరిష్కరిస్తేనే భూములు ఇస్తామని చెప్పడంతో కలెక్టర్ రంగ ప్రవేశం చేయాల్సి వచ్చింది. ఆయన చొరవతో సమస్య కాస్త పరిష్కారం అయ్యింది. ఆయన వెంట తహశీల్దార్ గురప్ప, టీడీపీ మండల కన్వీనర్ దొరబాబు, ఇతర అధికారులు నాయకులు ఉన్నారు.

తహశీల్దార్‌లు వేగంగా స్పందించాలి

- రెవెన్యూ అంశాలపై బాధితులకు న్యాయం చేయాలి
- అధికారులకు కలెక్టర్ సుమిత్ కుమార్ దిశానిర్దేశం

అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: రెవెన్యూ అంశాలపై తహశీల్దార్‌లు వెంటనే స్పందించి బాధితులకు న్యాయం చేయాలని కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో చిత్తూరు, నగరి డివిజన్‌లకు సంబంధించిన ఆర్డివోలు, తహశీల్దార్లతో రెవెన్యూ సంబంధిత అంశాలపై జెసీ జి.విద్యాధరితో కలసి సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ శాఖ కీలకమైనదని ప్రజలు ఎంతో నమ్మకంతో రెవెన్యూ అంశాల పరిష్కారం నిమిత్తం వచ్చే బాధితులకు సమస్యను బట్టి అప్పటికప్పుడే పరిష్కరించే అంశాలపై చొరవ చూపాలని, భూ వివాదాలకు సంబంధించి ఇరు పార్టీలతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేయాలన్నారు. రెవెన్యూ శాఖకు సిబ్బంది కొరత ఉన్నదని, దీనిని అధిగమించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. నిర్ణీత గడువులోపు వెబ్ ల్యాండ్ కరక్షన్‌లు, మ్యూటేషన్‌ల సమస్యల నిమిత్తం అందే దరఖాస్తులను రికార్డుల ఆధారంగా క్షేత్ర స్థాయి పరిశీలన అనంతరం పరిష్కరించాలన్నారు. రెవెన్యూ రికార్డులను సురక్షితమైన ప్రాంతంలో భద్రపరచాలని సూచించారు. రీసర్వేపై అందే దరఖాస్తులను పరిష్కరించేందుకు, పిజిఆర్‌ఎస్ అర్జీల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతనిస్తూ షెడ్యూల్ మేరకు అర్జీదారులతో ప్రతి శనివారం హియరింగ్‌లు నిర్వహించి చర్యలు చేపట్టాలన్నారు. జెసీ మాట్లాడుతూ విఆర్‌ఏలు, విఆర్‌ఓలకు వారి విధులకు సంబంధించి డివిజన్ స్థాయిలో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు, తద్వారా వారి పని తీరును మెరుగు పరచేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో డిఆర్‌వో మోహన్ కుమార్, చిత్తూరు, నగరి ఆర్డివోలు శ్రీనివాసులు, భవానీ శంకరి, కలెక్టరేట్ ఏఓ కులశేఖర్, సర్వే శాఖ ఏడి జయరాజ్, సంబంధిత తహశీల్దార్‌లు, తదితరులు పాల్గొన్నారు.

శ్మశాన స్థల సమస్యను పరిష్కరించాలి

- ప్రజా పోరులో సీపీఎం నాయకులు ఈశ్వర్ డిమాండ్

ప్రజాశక్తి-గంగవరం: ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రజా పోరు గంగవరం మండలంలో బుధవారం మేలుమాయి సచివాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు ఈశ్వర్ మాట్లాడుతూ మేలుమాయి దళితవాడకు శ్మశాన స్థలం లేకపోవడంతో ఎవరైనా చనిపోతే చెరువులలో, కాలవల గట్లపైన మృతదేహాలను పూడ్చుకుంటున్నారు. వర్షాలు వచ్చినప్పుడు చెరువులు కాలవలలో నీళ్లు నిండినప్పుడు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ నివసిస్తున్నదంతా పేదలు సంవత్సరాలకు కొద్ది సమస్యలు పరిష్కారం చేయకుండా నిర్లక్ష్యం చేయడం సరైనది కాదని, పేదలకు ఇబ్బంది కలగకుం డా సరైన సమస్యలను పరిష్కారం చేయాల న్నారు. ఇదే కాకుండా కుటుంబంలో పిల్లల పెద్దవారైన తర్వాత పెళ్లి అయిన వారికి ఇం డ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తాగునీటి సమస్య కూడా ఉందని ప్రజలు సిపిఎం ప్రచార కార్యక్రమంలో తెలిపారు. ఈ సమస్యలు పరిష్కారం కోసం కార్పొరేషన్ అధికారులు వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. పేదల నివసిస్తున్న కాలనీలపై ప్రత్యేక దృష్టి పెట్టి మౌలిక వసతులు కల్పించాలని లేని పక్షంలో 15వ తేదీన తహశీల్దర్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామన్నారు. ఈ ప్రజా పోరు కార్యక్రమంలో సుబ్రమణ్యం, విక్కీ, శ్రీనాథ్ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

అంగన్వాడీ మినీ సెంటర్‌లను మెయిన్ సెంటర్‌గా మార్చాలి

16న ధర్నాకు సిఐటియు పిలుపు

వినతి పత్రం అందజేస్తున్న సిఐటీయూ నాయకులు, సీపీఎం జిల్లా కన్వీనర్

ప్రజాశక్తి-వెదురుకుప్పం: మినీ అంగన్వాడీ సెంటర్లను మెయిన్ సెంటర్‌లుగా మార్చాలని రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా 16న కలెక్టరేట్ల వద్ద జరిగే ధర్నాలు జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు వాడ గంగరాజు పిలుపునిచ్చారు. బుధవారం కార్వేటినగరంలో సిడిపివోకు వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు 42రోజులు పాటు అంగన్వాడీల సమ్మె చేసిన సందర్భంగా వారు అధికారంలోకి వస్తే మెయిన్ సెంటర్‌గా మారుస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. వర్కర్ పని హెల్పర్ పని రెండు చేయడం ఒకరికే సాధ్యం కాదని చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కాళీ పోస్టుల్లో మినీ వర్కర్లకు ప్రమోషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మెయిన్ వర్కర్‌తో సమానంగా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలు పరిష్కారం కోసం 16న జరిగే కలెక్టరేట్ వద్ద ధర్నాను జిల్లాలోని మినీ అంగన్వాడీలందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు విజయ, మమతలు పాల్గొన్నారు.

ఆహార పదార్థాల తనిఖీ

పానీపూరీ బండి వద్ద నాణ్యత పరిశీలిస్తున్న కడా పీడీ

ప్రజాశక్తి-కుప్పం టౌన్: కుప్పం పట్టణ పరిధిలో పురపాలక సంఘం కమిషనర్ శ్రీనివాస రావుతో కలిసి కడా పీడీ వికాస్ మరమత్ ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. ఇందులో భాగంగా రోడ్ల పక్కన ఉన్న పానీపూరి బండ్లను, అందులో ఉపయోగించు ఆహార పదార్థాలను పరిశీలించారు. అలాగే పారిశుభ్రత గురించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

కరువు నివారణకు ఉపాధి

- డ్వామా పీడీ రవి కుమార్

ప్రజాశక్తి-వి కోట: ఈ ఏడాధి వర్షాలు సక్రమంగా కురవకపోవడంతో జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వం కరువు మండలాలను ప్రకటించడం జరిగింది. ఇందులో భాగంగా వలసలను నివారించి కూలీలకు ఉపాధి కల్పించడం ద్వారా కరువును అధిగమిస్తామని డ్వామా పీడీ రవికుమార్ తెలిపారు. ఈ విషయంపై ప్రజాశక్తి ప్రతినిధితో వారు మాట్లాడారు.

ప్రజాశక్తి: జిల్లా వ్యాప్తంగా కరువును అరికట్టేందుకు ముందస్తు ప్రణాళికలు ఏమైనా చేపట్టారా.?

పీడీ: జిల్లా వ్యాప్తంగా ఈ ఏడాధి తగినంత వర్షపాతం నమోదు కాకపోవడంతో ప్రజలకు ఉపాధి కల్పించే లక్ష్యంగా వలసలను నివారించేందుకు కూలీలకు వివిధ రకాల పనులు కల్పించేందుకు కలెక్టర్ ఆదేశాల మేరకు చర్యలు తీసుకున్నాం. జిల్లాలోని అన్ని మండలాల్లో కూలీలకు పనులు కల్పించడం ద్వారా ఉపాధి పనులు కల్పిస్తున్నాం. మండల స్థాయి నుంచి జిల్లా కేంద్రానికి అందిన పనుల వివరాల మేరకు అనుమతులు మంజూరు చేసి ఉపాధి అవకాశాలు మెరుగు పరిచేందుకు చర్యలు చేపట్టడం జరిగింది.

ప్రజాశక్తి: గతంలో కూలీలకు ఉపాధి హామీ పనులకు చేతి పనిముట్లు అందించేవారు ప్రస్తుతం అందించడం లేదు కారణం ఏమిటి.?

పీడీ: మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం అమలైన మొదటి రోజులలో దేశంలోని వివిధ రాష్ట్రాలకు ఉన్న వెసులుబాటు మేరకు పనిముట్లను కూలీలకు అందించేవారు. పథకం అమలులో చేపట్టిన మార్పులు వల్ల దేశం మొత్తం ఒకే విధమైన పద్ధతి అమల్లోకి రావడంతో వాటిని రద్దు చేయడం జరిగింది.

ప్రజాశక్తి: కూలీల వలసలు నివారణకు ఉపాధి హామీ పథకం ఏ విధంగా దోహదపడుతుంది..?

పీడీ: నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం చొరవతో జిల్లా వ్యాప్తంగా 50 కోట్ల రూపాయలతో 2300 పశువుల షెడ్లు మంజూరు చేయడం జరిగింది. వీటిలో 600 షెడ్లు వరకు వివిధ దశల్లో నిర్మాణాలు జరుగుతున్నాయి. వీటి ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధిని పెంపొందించేందుకు దోహదపడుతుంది. అదేవిధంగా పండ్ల తోటల పెంపకం, పట్టు సాగు విస్తీర్ణం పెంచడం, పూల సాగును పెంచడంతోపాటు ఇంకుడు గుంతలు విరివిగా మంజూరు చేయడం ద్వారా కూలీలకు పనులు కల్పించేందుకు చర్యలు తీసుకున్నాం.

ప్రజాశక్తి: ఉపాధి కూలీల సంఖ్య పెంచేందుకు ఎటువంటి చర్యలు చేపట్టారు..?

పీడీ: జిల్లా వ్యాప్తంగా ఈ ఆర్థిక సంవత్సరంలో 75 కోట్ల రూపాయలతో అంతర్గత రహదారులు, సిమెంట్ రోడ్ల నిర్మాణానికి శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు ఇతర ప్రజాప్రతినిధుల ప్రతిపాదన మేరకు అనుమతులు మంజూరు చేశాం. వీటితో పాటు చెరువులు పూడికతీత పనులు చేపట్టడం రైతుల పొలాల్లో వివిధ రకాల పళ్ళ తోటలు సాగుకు అనుమతులు ఇవ్వడంతో పాటు కూలీలు అడిగిన తక్షణం పనులు కల్పించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేశాం.

ప్రజాశక్తి: వ్యవసాయ రంగానికి ఉపాధి హామీ పథకాన్ని ఎందుకు అనుసంధానం చేయడం లేదు.?

పీడీ: గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ రంగంలో కూలీల పాత్రను పెంచేందుకు రైతుల వ్యవసాయ పొలాలకు గట్లు వేయడం, పూలు, పండ్ల తోటల పెంపకానికి అనుమతులు ఇవ్వడం ద్వారా రైతులకు కూలీల ఖర్చులు తగ్గేందుకు దోహదపడుతుంది. చెరువుల్లో పూడిక తీసిన వండ్రు మట్టిని పొలాలకు తరలించేందుకు వెసులుబాటు కల్పిస్తున్నాం.

ప్రజాశక్తి: జిల్లాలో ఉపాధి హామీ పథకం ద్వారా ప్రజల మౌలిక అవసరాలు తీర్చేందుకు చేపట్టిన చర్యలు ఏమిటి.?

పీడీ: పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ వారి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇతర ప్రజాప్రతినిధుల సూచనల మేరకు సిమెంట్ రోడ్లు, భవనాలు, మురుగునీటి కాలువలు నిర్మాణాలు చేపడుతున్నాం. వీటికి సంబంధించి ఇప్పటికే 110కోట్ల రూపాయల మేర మెటీరియల్ కాంపోనెంట్ విడుదల చేయడం జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో జీవనోపాదుల పెంపుపై దృష్టి సారించి వారి అభివృద్ధికి వివిధ పథకాలు అమలు చేస్తున్నాం. గత ప్రభుత్వంలో ఆగిపోయిన పెండింగ్ బిల్లులు విడతల వారి చెల్లించడం జరుగుతుంది. జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న రోడ్ల నిర్మాణాల పనులు డిసెంబర్ చివరి నాటికి పూర్తి చేయాలన్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జిల్లాలో పనులను వేగవంతం చేయాలని సిబ్బందిని ఆదేశించాం.

దంతాల పరిరక్షణ ప్రథమ బాధ్యత

ప్రజాశక్తి-కుప్పం రూరల్: దంతాల పరిరక్షణ ప్రథమ బాధ్యత అని దంత వైద్య నిపుణులు డాక్టర్ భవ్య తెలిపారు. బుధవారం కుప్పం మండల పరిధిలోని గోనుగూరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో కెసి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ మంజునాథ్ ఆధ్వర్యంలో దంత పరిరక్షణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దంత వైద్యులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ దంతాల పరిరక్షణకు విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

అదనపు ఎస్పీగా రాజశేఖర్ రాజు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: అన్నమయ్య జిల్లాలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్‌గా పని చేస్తున్న రాజశేఖర్ రాజు అడిషనల్ ఎస్పీల బదిలీల్లో భాగంగా చిత్తూరు జిల్లా ఆపరేషన్ అడిషనల్ ఎస్పీగా నియమితులయ్యారు.

ప్రత్యేక వైద్య శిబిరం

ప్రజాశక్తి-కుప్పం టౌన్: విక్టరీ బోర్డింగ్ పాఠశాలలో బుధవారం ప్రత్యేక ప్రతిభావంతులకు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా న్యాయమూర్తి ఆరిఫా షైక్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల పరిధిలోని ప్రత్యేక ప్రతిభావంతులైన విద్యార్థులకు వివిధ రకాల ఆరోగ్య పరీక్షలను నిర్వహించారు. అనంతరం ముఖ్యఅతిథి మాట్లాడుతూ విక్టరీ బోర్డింగ్ పాఠశాలలో మూగ, చెవిటి విద్యార్థులకు సేవలు అందించడం హర్షించదగ్గ విషయమన్నారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల పాఠశాల యాజమాన్యం ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

మినీ గోకులాలు రైతులకు ఓ వరం

- ఎంపీడీవో మోహన్ మురళి

ప్రజాశక్తి-ఎస్ఆర్ పురం: మినీ గోకులాలు పాడి రైతులకు వరమని వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో మోహన్ మురళి లబ్ధిదారులకు సూచించారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో జరిగిన మినీ గోకులాల లబ్ధిదారుల సమావేశంలో ఈయన మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనలకు అనుసరించి గోకులాలు నిర్మించుకోవాలని కోరారు. రెండు ఆవులు, నాలుగు ఆవులు, ఆరు ఆవులు యూనిట్లుగా పరిగణించి ప్రభుత్వం పూర్తి సబ్సిడీతో గోశాలలను నిర్మాణానికి నిధులు మంజూరు చేసిందని, దుర్వినియోగం జరగకుండా షెడ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. పశువైద్యాధికారి శ్రీవిద్య ఏపిఎం చంద్రశేఖర్ ఏఈ జ్యోతి లబ్ధిదారులు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యా ఉపకరణాల పంపిణీ

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: మండలంలోని గుంతూరు ప్రాథమిక పాఠశాలలో గ్రామానికి చెందిన భాష్యం వంశీ చౌదరి కుమారుడు భాష్యం ఇషాన్ కిషన్ పుట్టినరోజు సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు విద్య ఉపకరణాలు పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతోనే పేదరికం నిర్మూలన అవుతుందని ప్రతి గ్రామంలోనూ విద్యావంతులు తయారైనప్పుడు గ్రామ అభివృద్ధి చెందుతుందని ఉద్దేశంతో పాఠశాలలో విద్యా ఉపకరణాలు పంపిణీ చేపడుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి ఛైర్మన్ జోష్ణ ప్రధానోపాధ్యాయులు వాసుదేవయ్య, ఉపాధ్యాయులు సునీత తదితరులు పాల్గొన్నారు.

తప్పిన పెను ప్రమాదం

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండలంలోని పుంగనూరు జాతీయ రహదారిలో మదనపల్లి నుంచి తమిళనాడు వెళ్తున్న టమాటా బులోరా ముందు వెళ్తున్న టెంపోని తప్పించబోయి అదుపుతప్పింది. సమీపాన గుట్ట ఉండడంతో వాహనం అక్కడే ఆగింది. పెను ప్రమాదం తప్పింది.

ఉపాధి హామీ చట్టం పేదలకు వరం

- డ్వామా పీడీ రవికుమార్

సామాజిక తనిఖీ బహిరంగ సభ

ప్రజాశక్తి-వి కోట: పేద ప్రజలు, వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పనలో ఉపాధి హామీ పథకం ఒక వరమని చిత్తూరు జిల్లా డ్వామా పీడీ రవికుమార్ తెలిపారు. మండల పరిధిలో 2023 – 24 సంవత్సరానికి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా జరిగిన పనులకు సంబంధించి సామాజిక తనిఖీ బహిరంగ సభ స్థానిక మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో బుధవారం ప్రాజెక్టు అధికారి ఎంపీడీవో శివన్న అధ్యక్షతన నిర్వహించారు. గడచిన ఆర్థిక సంవత్సరంలో మండలంలో మొత్తం 2634 పనులకు గాను 11.13 కోట్ల రూపాయలు ఖర్చుకు సంబంధించి ఈ నెల 1 నుంచి పంచాయతీల వారిగా తనిఖీ సిబ్బంది క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి పనులను పరిశీలించారు. గ్రామసభలు నిర్వహించి తనిఖీ బృందం పనుల వివరాలను చర్చించారు. బుధవారం మండల స్థాయిలో బహిరంగ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన డ్వామా పీడీ రవికుమార్ మండలంలోని పంచాయితీల వారి వివరాలను పరిశీలించారు. సామాజిక తనిఖీ బృందం తనిఖీలు నిర్వహించి వాళ్ళ అంశాలను గుర్తించారు. క్షేత్రస్థాయిలో జాబ్ కార్డులు అప్డేట్ సక్రంగా అప్లోడ్ చేయకపోవడం కొన్ని ప్రాంతాల్లో కూలీలకు ప్రభుత్వం ఆదేశాల మేరకు పని ప్రదేశాల్లో తాగునీరు, నీడ, ఫస్ట్ ఎయిడ్ వంటి సదుపాయాలు కల్పించకపోవడం గుర్తించినట్లు సభ దృష్టికి తీసుకొచ్చారు. ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పండ్లతోటల పెంపకంతో పాటు పంచాయతీరాజ్ శాఖ ద్వారా చేపట్టిన పనుల వివరాలు సభ దృష్టికి తీసుకొచ్చారు. పథకం కూలీలకు రైతులకు, గ్రామ పంచాయతీల అభివృద్ధి చేసుకోవడానికి ఒక వరం లాంటిదని, ఉపాధి హామీ పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని పీడీ సూచించారు. సామాజిక తనిఖీ సిబ్బంది గుర్తించిన అంశాలలో మామిడి మొక్కలు చనిపోయిన వివరాలు తెలియజేసి రైతులను నాటుకోమని చెప్పి ఆదేశించారు. అదేవిధంగా అదనంగా చెల్లించిన వేతనాలను రికవరీ చేయాలని సిబ్బందికి చెప్పారు. ఒక పనికి అదనంగా మెటీరియల్ డబ్బులను తిరిగి రికవరీ చేయాలన్నారు. ఈ తనిఖీలలో తనకి బృందం రు.39504 రికవరీ చేయాలని తెల్చినట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో ఏపీవో అశోక్ రెడ్డి, ఏఈ శ్రీనివాస్, ఎస్ఆర్‌పి బుజ్జి, పంచాయతీ కార్యదర్శులు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

చిత్తూరు సమస్యలు అసెంబ్లీ దృష్టికి..

- గళం వినిపించిన ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్

అసెంబ్లీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జగన్‌మోహన్

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: ఏపీ శాసనసభలో చిత్తూరు నియోజకవర్గ గళాన్ని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ గట్టిగా వినిపించారు. చాలా ఏళ్ల తర్వాత చిత్తూరు నియోజకవర్గ ప్రజల సమస్యలు అసెంబ్లీ దృష్టికి వెళ్లాయి. రాష్ట్ర వార్షిక బడ్జెట్‌పై ఎమ్మెల్యే బుధవారం అసెంబ్లీలో మాట్లాడారు. మొదటిసారి ఎమ్మెల్యేగా ఎన్నికై.. అసెంబ్లీలో మొదటి సారిగా చేసిన ప్రసంగంలోనే నియోజకవర్గ సమస్యలు, రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణం, గత పాలకుల వైఫల్యాలపై సూటిగా.. స్పష్టంగా మాట్లాడి ఆకట్టుకున్నారు. ఎన్నికల సందర్భంగా చిత్తూరు ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు చిత్తూరులో యూనివర్సిటీ ఏర్పాటు, అడివిపల్లి రిజర్వాయర్ నుంచి పైప్లైన్ ద్వారా నీటి సరఫరా, ఇతర సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సాయం చేయాలని కోరారు. ప్రధానంగా నిధుల కొరతతో ఇబ్బంది పడుతున్న చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి కోసం, నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనుల కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని సభాధ్యక్షుల ద్వారా సీఎం చంద్రబాబుని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల వారికి, అన్ని వ్యవస్థల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తుందన్నారు. 2019–24 మధ్య రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమ పరంగా ఎంతో నష్టపోయిందనే విషయం ప్రజలందరికీ తెలుసన్నారు. అమరావతి రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులను నమ్మకాన్ని నిలబెట్టడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచి.. నేడు అసెంబ్లీలో మాట్లాడే అవకాశం కల్పించిన సీఎంకి, మంత్రి నారా లోకేష్‌కి, చిత్తూరు నియోజకవర్గ ప్రజలకు, తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

సమిష్టిగా పనిచేయాలి: కలెక్టర్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: క్షేత్రస్థాయిలో అంగన్వాడీ వర్కర్, ఆశా, ఏఎన్ఎంలు సమిష్టిగా పనిచేయాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. తద్వారా అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారం అందించడంతో పాటు సకాలంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ద్వారా వైద్య సేవలు అందించేందుకు అవకాశం ఉంటుందని సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లో స్త్రీ శిశు సంక్షేమ శాఖ సంబంధించిన అంశాలపై సిడిపిఓలు, సూపర్వైజర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వైద్య ఆరోగ్యశాఖ, ఐసిడిఎస్ శాఖలు క్షేత్ర స్థాయిలో సమన్వయంతో పని చేయడం ద్వారా గర్భవతుల ఆరోగ్య సంరక్షణతో పాటు మాతా శిశు మరణాల నివారణ సులభతరం అవుతుందన్నారు. క్షేత్రస్థాయిలో స్థానికంగా ఉండే అంగన్వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు వారి పరిధిలో గల గర్భిణీలు, బాలింతల ఆరోగ్య స్థితి గతులపై ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వారికి అవసరమైన వైద్య సేవలతో పాటు పోషకాహారం అందించడంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. అంగన్వాడీ సూపర్వైజర్లు, అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషకాహార పంపిణీని మాత్రమే పర్యవేక్షణ చేయకుండా ఆయా కేంద్రాల పరిధిలో గల గర్భవతులు వివరాలు వారి ఆరోగ్య స్థితిగతులు సంబంధిత అంశాలపై రికార్డులను పరిశీలించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారుల ఆరోగ్య సంరక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తూ.. పిల్లలు ఎత్తుకు తగ్గ బరువు ఉండేలా చూడాలని, బరువు తక్కువ గల పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టి వారికందించే ఆహార విషయమై వారి తల్లి దండ్రులకు తెలియజేయాలన్నారు. బాల్య వివాహాలు, టీనేజ్ ప్రెగ్నెన్సీలకు సంబంధించి కరపత్రాలను ముద్రించి అవగాహన నిమిత్తం తల్లిదండ్రులకు అందించాలన్నారు. మండల, గ్రామస్థాయిలో జరిగే సమావేశాలలో ఈ అంశాలపై ప్రజలకు అవగాహన పెంచాలన్నారు. జిల్లాలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 12 ఐసిడిఎస్ ప్రాజెక్టుల ద్వారా 2420 మెయిన్, మినీ అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఏడు నెలల నుంచి మూడు సంవత్సరాల వరకు 55,575 మంది చిన్నారులకు, మూడు సంవత్సరాల నుంచి ఆరు సంవత్సరాల వరకు 35799 మంది పిల్లలకు,11,282 మంది గర్భవతులకు పౌష్టికాహారం అందించడం జరుగుతున్నదని స్త్రీ సంక్షేమ శాఖ అధికారి కలెక్టర్‌కు వివరించారు. సమావేశంలో ట్రైనీ కలెక్టర్ హిమ వంశీ, డిఎంహెచ్‌వో డాక్టర్ ప్రభావతి దేవి, జిల్లా స్త్రీ సంక్షేమ శాఖ అధికారి హైమావతి సిడిపిఓలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

పుస్తక ఆవిష్కరణ

ప్రజాశక్తి-గుడిపల్లి: ద్రావిడ విశ్వవిద్యాలయం కన్నడ శాఖధ్యక్షులు ఆచార్య జయలలిత తమిళం తొల్గప్పియం ఇళంపురనార్ వ్యాఖ్యానంతో మొదటిసారిగా కన్నడలోకి అనువదించబడింది. ఈ అవకాశాన్ని చెన్నై సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్లాసికల్ తమిళ్ భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ ఈ అవకాశాన్ని ఇచ్చింది. దక్షిణ భారత భాషల మధ్య వ్యాకరణ సంబంధం వర్క్‌షాప్ నవంబర్ 5 నుంచి 11 వరకు జరిగింది. వర్క్‌షాప్ ముగింపు కార్యక్రమం తిరువల్వర్ హాల్లో ఘనంగా జరిగింది. ఆచార్య జయలలిత తమిళం తొల్గప్పియం ఇళంపురనార్ వ్యాఖ్యానంతో మొదటిసారిగా కన్నడలోకి అనువాదం చేశారు. ఈ పుస్తకాన్ని సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్లాసికల్ తమిళ్ డైరెక్టర్ డా.చంద్రశేఖరన్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో కులసచివులు డా.భువనేశ్వరి వైస్ ప్రెసిడెంట్ సుధా శేషయ్య, డాక్టర్ గోపాలకృష్ణ, డాక్టర్ సెలవదొరై పాల్గొన్నారు.

అంబేద్కర్ భవనం అభివృద్ధికి అడుగులు

ప్రజాశక్తి-కుప్పం టౌన్: కుప్పం పట్టణ పరిధిలోని అంబేద్కర్ భవన అభివృద్ధికి పనులు ప్రారంభం కానుంది. ఇందులో భాగంగా బుధవారం స్థానిక రెవెన్యూ అధికారులు కమ్యూనిటీ భవన ప్రాంగణాన్ని సర్వే చేసి, సరిహద్దులు నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు కన్నన్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు సుబ్బు, రాజ్ కుమార్, ప్రకాష్, మునస్వామి మురుగేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం దళిత నాయకులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అంబేద్కర్ కమ్యూనిటీ భవనాలను ఆధునీకరించి, అభివృద్ధి చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేసినట్టు తెలిపారు. ఆయన ఆదేశాల ప్రకారం రెవెన్యూ అధికారులు కమ్యూనిటీ భవన ప్రాంగణాన్ని పరిశీలించి, అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపడం జరుగుతుందన్నారు.

ఆహ్లాదం.. ఆమడదూరం

అంద హీనంగా కట్టమంచి చెరువు కట్ట

ప్రజాశక్తి-చిత్తూరు టౌన్: చిత్తూరు పట్టణ నడిబొడ్డున ఉన్న కట్టమంచి చెరువు కట్ట ఆహ్లాదాన్ని పంచేది. నేడు ఆహ్లాదం కనుమరుగైపోయింది. చిత్తూరు నగరంలో కట్టమంచి చెరువు కట్టపై ప్రతిరోజు ఉదయం సాయంత్రం వందల మంది వాకింగ్ చేస్తుంటారు. గతంలో చుడ ఆధ్వర్యంలో లక్షలు ఖర్చు చేసి చెరువు కట్ట పైన పార్కులు ఏర్పాటు చేసి కట్టకు ఇరువైపులా పూలకుండలను ఉంచడం జరిగింది. గత కొంతకాలంగా పూలకుండీలను సంబంధిత సిబ్బంది పట్టించుకోక పోవడంతో మొక్కలు ఎండిపోయి అందులో పిచ్చి మొక్కలు గడ్డి పెరిగి ఆ కుండీలు అంద హీనంగా తయారయింది. దీనికి తోడు చెరువు కట్ట పైన మందుబాబులు, మాదకద్రవ్యాలు తీసుకునేవారు అధికమయ్యారు. వీరు ఆగడాలు వాకింగ్ చేసే వారికి ఇబ్బందికరంగా తయారైంది. సాయంత్రం వేళల్లో తల్లిదండ్రులు పిల్లల్ని తీసుకుని ఆటవిడుపు కోసం చెరువు కట్ట పైకి వస్తే యువకులు ఆకతాయిలు బర్త్‌డేల పేరుతో టపాకాయలు కాలుస్తూ, కేకులు కట్ చేస్తూ మద్యం సేవిస్తూ నానా హంగామా చేస్తున్నారు. ప్రశాంతంగా పిల్లలతో గడుపుదామని వస్తే ఇక్కడ వీరి ఆగడాలకు నానా ఇబ్బందులు పడుతున్నామని తల్లిదండ్రులు, వృద్ధులు మండిపడుతున్నారు. చెరువుకట్ట పైన ఎటు చూసినా చెత్తాచెదారం మందు బాటిల్లు పిచ్చి మొక్కలతో కట్ట అంద హీనంగా తయారై అస్తవ్యస్తంగా ఉన్నది. ఇప్పటికైనా సంబంధిత సిబ్బంది పూలకండ్లలో పూల మొక్కలను ఏర్పాటు చేసి వాకర్స్‌కి, స్థానికులకు ఆహ్లాదాన్ని పంచే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని పట్టణవాసులు కోరుతున్నారు.

సృజనాత్మకత మెరుగుపడాలి

మాస పత్రికను ఆవిష్కరిస్తున్న హెచ్‌ఎం

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: విద్యలో సృజనాత్మకత మెరుగవ్వాలని ప్రధానోపాధ్యాయులు రాజలక్ష్మి అన్నారు. బుధవారం మండలంలోని మంగళపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళ వాణి 30వ మాస పత్రిక ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ పాఠశాలలో 2018 నుంచి విద్య వైజ్ఞానం కోసం మాసపత్రికలను ప్రారంభించారని వీటివలన విద్యార్థులు మెరుగైన విద్య అందుకుంటున్నారన్నారు. విద్యార్థులకు అవసరమైన పాఠ్యాంశంలోని ప్రశ్నలు సమాధానాలు సంచికలో ప్రచురించి విద్యార్థులకు తోడ్పాటిస్తున్నదన్నారు. 30వ సంచిక మాసపత్రిక ముద్రణకు నలగం పల్లి గ్రామానికి చెందిన ధరణి ప్రసాద్, మధుసూదన్ ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. పేద విద్యార్థుల పట్ల అభిమానం చూపారని వీటన్నిటిని గ్రహించి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. అనంతరం పత్రిక ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రసాద్, సుబ్రహ్మణ్యం, రమాదేవి, సంజీవి, పిల్లారప్ప, సంపంగి, ప్రేమ కృష్ణ, ధన శేఖర్, మోహన్ రెడ్డి, శ్రీనివాసులు, భారతి, విశ్రాంతి ఉపాధ్యాయులు మోహన, రామలింగం, అమర్నాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్

ప్రజాశక్తి-కుప్పం రూరల్: ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు కడా పీడీ వికాస్ మరమత్ తెలిపారు. బుధవారం కుప్పం మండలం కంగుంది గ్రామంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కడా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం, టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. అలాగే ప్రజల నుంచి స్థానిక సమస్యలపై వినతి పత్రాలను స్వీకరించారు. సమస్యల ప్రాధాన్యతను బట్టి అక్కడికక్కడే వాటికి పరిష్కారాన్ని చూపారు. అనంతరం గ్రామ పరిధిలో పర్యటించి, గ్రామ అవసరాలను గుర్తించి, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటిని పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నమ్మకాన్ని నిలబెట్టుకుంటా

- ఎమ్మెల్యే డాక్టర్ థామస్

సీఎంని కలిసిన ఎమ్మెల్యే డాక్టర్ థామస్

ప్రజాశక్తి-వెదురుకుప్పం: తనపై నమ్మకంతో ప్రభుత్వ విప్‌గా నియమించిన సీఎం చంద్రబాబుకు రుణపడి ఉంటానని జీడీ నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ తెలిపారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. తనకు ఇచ్చిన బాధ్యతను నమ్మకంతో నిలబెట్టుకుంటానని ఓ ప్రకటన ద్వారా స్థానిక పాత్రికేయులకు తెలిపారు.

కుప్పం యువత.. అరుదైన ఘనత

ప్రజాశక్తి-కుప్పం టౌన్: అగ్నిపుత్ర్ ఉద్యోగులుగా కుప్పం యువత ఒక్కసారిగా 12మంది ఎన్నిక కావడం ఆనందంగా ఉందని యూసన్ అకాడమీ డైరెక్టర్ ఉదయ్ కుమార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ గత కొద్ది రోజులకు ముందు కడపలో భారత సైన్యం అగ్నిపుత్ర్ నియామకాలు చేపట్టిందన్నారు. సుమారు 1200 ఉద్యోగాల కోసం నియామకాలు జరగగా, తమ అకాడమీ నుండి 12 మంది అభ్యర్థులు రాత పరీక్షలకు హాజరు అయినట్టు తెలిపారు. ఇందులో 12 మంది రాత పరీక్షలలో పేర్లతో సాధించారని, త్వరలో ప్రభుత్వం చేపట్టబోవు ఫిజికల్ ఫిట్నెస్ ఎంపికలలో పాల్గొన్న నున్నట్టు తెలిపారు. అదేవిధంగా కుప్పం ప్రాంతంలోని నిరుద్యోగ యువత ఆర్మీ, నేవీ, పోలీసు ఉద్యోగాలు సాధించడానికి తమ అకాడమీ తరుపున శిక్షణ అందిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మెనూ ప్రకారమే భోజనం వడ్డించాలి

- ఎంఈవో లీలారాణి

ప్రజాశక్తి-పలమనేరు: ప్రభుత్వ పాఠశాల పిల్లలకు మెనూ ప్రకారమే మధ్యాహ్న భోజనాన్ని వడ్డించాలని ఎంఈవో లీలారాణి అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల, ఉర్దూ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా నాణ్యమైన భోజనాన్ని అందించాలని సిబ్బందికి సూచించారు.

శ్రుతిమించి ప్రవర్తన..
పార్కులే అడ్డా..!

ప్రజాశక్తి-చిత్తూరు టౌన్: చిత్తూరు పార్కుల్లో ప్రేమికుల ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతోంది. వారి వెకిలిచేష్టలకు, ముద్దు ముచ్చట్లకు నిలయాలుగా పార్కులు మారాయి. వీరు చేష్టలకు పార్కులోని మిగిలిన వారు ఇబ్బందులు పడుతున్నారు. పిల్లలతో ఆహ్లాదంగా గడిపేందుకు పార్కులకు వస్తే వీరి చేష్టలు చూసి పిల్లలు పాడైపోతారని పిల్లల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా విద్యార్థిని, విద్యార్థులు ఈ విధంగా వ్యవహరించడం బాధాకరంగా ఉందని వారు వాపోతున్నారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లలు ఉన్నతి కోసం, ఉన్నత విద్యల కోసం పంపితే, వీరు ఈ విధమైనటువంటి పాడు పనులు చేస్తూ వారి వారి నమ్మకాలను వమ్ము చేస్తున్నారని స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, పార్క్ సిబ్బంది చర్యలు తీసుకొని వారి ఆగడాలు అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

APPLICATION FOR REFERENCE OF A DISPUTE TO ARBITRATION BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS AT CHITTOOR
(UNDER SECTION 64 RULE 45 of CHIT FUNDS ACT)
A. R. C. No: 60 of 2022
Between;
M/s Astamahalakshmi Chit Funds (regd), office at 20-148, Jail Khana Street, Naidu Buildings, Chittoor Town and District, A.P rep by its Foreman, L. Sambasiva Naidu S/o Late L. Venkatadri Naidu ... Disputant
And;
E. Chandra Sekhar Naidu and another ... Opponents
NOTICE TO OPPONENTS
1. E. Chandrasekhar Naidu, S/o. E. Doraswamy Naidu, aged 40 years, Hindu, working as police constable residing at Moravapatoor village, Erracheruvu Palli Post, Puthalapattu Mandal, Chittoor Town and District, A.P.
2. C. Suresh, S/o. C. Venkataswamy, Hindu aged 47 years, working as Govt. Teacher residing at Kithchannagaripalli village, Vajiredypalli Post, Puthalapattu Mandal, Chittoor Town and District, A.P
Sir, Please take notice that the above case is posted to **27.11.2024,** for your notice and appearance at **10.30 am,** before the above said authority. You may appear either in person or through an advocate and file your objections if any, failing which the matter will be decided ex-parte.
S.VIJAYA BHASKAR RAO
Advocate for Disputant
Place: Chittoor Date: 12.11.2024

APPLICATION FOR REFERENCE OF A DISPUTE TO ARBITRATION BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS AT CHITTOOR
(UNDER SECTION 64 RULE 45 of CHIT FUNDS ACT)
A. R. C. No: 61 of 2022
Between;
M/s Astamahalakshmi Chit Funds (regd), office at 20-148, Jail Khana Street, Naidu Buildings, Chittoor Town and District, A.P rep by its Foreman, L. Sambasiva Naidu S/o Late L. Venkatadri Naidu ... Disputant
And;
C. Suresh and another ... Opponents
NOTICE TO OPPONENTS
1. C. Suresh, S/o. C. Venkataswamy, Hindu aged 47 years, working as Govt. Teacher residing at Kithchannagaripalli village, Vajiredypalli Post, Puthalapattu Mandal, Chittoor Town and District, A.P
2. E. Chandrasekhar Naidu, S/o. E. Doraswamy Naidu, aged 40 years, Hindu, working as police constable residing at Moravapatoor village, Erracheruvu Palli Post, Puthalapattu Mandal, Chittoor Town and District, A.P.
Sir, Please take notice that the above case is posted to **27.11.2024,** for your notice and appearance at **10.30 am,** before the above said authority. You may appear either in person or through an advocate and file your objections if any, failing which the matter will be decided ex-parte.
S.VIJAYA BHASKAR RAO
Advocate for Disputant
Place: Chittoor Date: 12.11.2024

APPLICATION FOR REFERENCE OF A DISPUTE TO ARBITRATION BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS AT CHITTOOR
(UNDER SECTION 64 RULE 45 of CHIT FUNDS ACT)
A. R. C. No: 62 of 2022
Between;
M/s Astamahalakshmi Chit Funds (regd), office at 20-148, Jail Khana Street, Naidu Buildings, Chittoor Town and District, A.P rep by its Foreman, L. Sambasiva Naidu S/o Late L. Venkatadri Naidu ... Disputant
And;
E. Chandra Sekhar Naidu and another ... Opponents
NOTICE TO OPPONENTS
1. E. Chandrasekhar Naidu, S/o. E. Doraswamy Naidu, aged 40 years, Hindu, working as police constable residing at Moravapatoor village, Erracheruvu Palli Post, Puthalapattu Mandal, Chittoor Town and District, A.P.
2. C. Suresh, S/o. C. Venkataswamy, Hindu aged 47 years, working as Govt. Teacher residing at Kithchannagaripalli village, Vajiredypalli Post, Puthalapattu Mandal, Chittoor Town and District, A.P
Sir, Please take notice that the above case is posted to **27.11.2024,** for your notice and appearance at **10.30 am,** before the above said authority. You may appear either in person or through an advocate and file your objections if any, failing which the matter will be decided ex-parte.
S.VIJAYA BHASKAR RAO
Advocate for Disputant
Place: Chittoor Date: 12.11.2024

APPLICATION FOR REFERENCE OF A DISPUTE TO ARBITRATION BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS AT CHITTOOR
(UNDER SECTION 64 RULE 45 of CHIT FUNDS ACT)
A. R. C. No: 64 of 2022
Between;
M/s Astamahalakshmi Chit Funds (regd), office at 20-148, Jail Khana Street, Naidu Buildings, Chittoor Town and District, A.P rep by its Foreman, L. Sambasiva Naidu S/o Late L. Venkatadri Naidu ... Disputant
And;
C. Suresh and another ... Opponents
NOTICE TO OPPONENTS
1. C. Suresh, S/o. C. Venkataswamy, Hindu aged 47 years, working as Govt. Teacher residing at Kithchannagaripalli village, Vajiredypalli Post, Puthalapattu Mandal, Chittoor Town and District, A.P
2. P. Jayasree, W/o. C.Suresh, aged 44 years, Hindu, house wife, Kithchannagaripalli village, Vajiredypalli Post, Puthalapattu Mandal, Chittoor Town and District, A.P
Sir, Please take notice that the above case is posted to **27.11.2024,** for your notice and appearance at **10.30 am,** before the above said authority. You may appear either in person or through an advocate and file your objections if any, failing which the matter will be decided ex-parte.
S.VIJAYA BHASKAR RAO
Advocate for Disputant
Place: Chittoor Date: 12.11.2024